# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

**బుధవారం, జూన్ 12, 2013**

**13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- III నంబరు -- 3**

**శక సంవత్సరం – 1935, జ్యేష్టం – 22**

## WEDNESDAY, THE 12th JUNE, 2013

**13 L.A. XII - II SESSION, VOL— III No. - 3**

**22 - Jyeshtha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి పి. శివదీక్ష |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు**

**అధికార నివేదిక**

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశపు రెండవ సమావేశము : మూడవ రోజు)**

**బుధవారం, జూన్ 12, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

3. ప్రభుత్వ బిల్లులు

**1. 2013, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు**

(ప్రతిపాదించబడినది)

4. సభా కార్యక్రమము

5. ప్రకటన

శాసనసభ లాంజ్‌లో ఏర్పాటు చేయబడిన ఫోటో ప్రదర్శన గురించి

6. సభా కార్యక్రమము (కొనసాగింపు)

-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## బుధవారం, జూన్ 12, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

మిస్టర్ స్పీకర్: ఈనాటి వాయిదా తీర్మానాలు.

(01) రాష్ట్రంలో విత్తనాలు మరియు ఎరువుల కొరత వల్ల రైతులకు కలుగుతున్నటువంటి ఇబ్బందుల గురించి శ్రీ ఎం. నర్సింహులు గారు మరియు ఇతర సభ్యులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

(02) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు మరియు ఇతరులు శ్రీ యెండల లక్ష్మీనారాయణ గారు, డా. నాగం జనార్దన్ రెడ్డి గారు మరియు శ్రీ ఎస్.వేణుగోపాలాచారి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

(03) ప్రాణహిత - చేవెళ్ల మరియు పోలవరం ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించుట గురించి శ్రీమతి వై.ఎస్. విజయమ్మ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

(04) ప్రధాన మంత్రి 15 సూత్రాల పథకం అమలు గురించి శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

(05) 14వ తేదీన జె.ఏ.సి. తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి అనుమతి గురించి శ్రీ గుండా మల్లేష్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

(06) మునిసిపాలిటీలు మరియు కార్పొరేషన్‌లలో పనిచేసే కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

ఈనాటి ఆరు వాయిదా తీర్మానాలను కూడా తిరస్కరించడమైనది. I request you all to come in different forms. One of your agenda has already been listed under Rule 344. Now, let us go into the Question Hour.

(" తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిమిత్తం శాసనసభలో తీర్మానం చేయాలని '' వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ టి.హరీష్ రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, ఇ.రవీందర్ రెడ్డి, జి.అరవింద్‌రెడ్డి గౌరవ సభాపతి పోడియం దగ్గరకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

( "ప్రాణహిత - చేవెళ్ల మరియు పోలవరం ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని '' వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సర్వ శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి మరియు శ్రీమతి యం. సుచరిత ప్లకార్డ్స్ చేతబూని గౌరవ సభాపతి పోడియం దగ్గరకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని "రైతులకు విత్తనాలు అందించలేని అసమర్ధ ప్రభుత్వం నశించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అంతరాయం)

నేను చెప్పే మాటలను ఒక నిమిషం వినండి. ఈ రోజు అజెండాను మీరు దయచేసి పరిశీలించండి. అందులో 344 క్రింద లిస్ట్ అయి ఉంది. రైతుల సమస్యల గురించి, విత్తనాల సరఫరా గురించి మరియు ఎరువులు గురించిన అంశాన్ని చర్చకు చేపట్టేందుకు నిర్ణయించడమైనది. కాబట్టి ఆ సందర్భంలో మీరు తప్పకుండా చర్చలో పాల్గొనవచ్చు.

దయచేసి సహకరించండి. ప్రశ్నోత్తరాల సమయంలోకి వెళ్దాం. Please co-operate. Please go back to your seats. సభను సజావుగా జరగనీయండి.

(అంతరాయం)

You must co-operate. దయచేసి సహకరించండి. సభ సజావుగా జరిగినట్లైతే అన్ని అంశాలను మనం చర్చించుకోవచ్చు. ప్రభుత్వాన్ని పరిష్కారం గురించి అడిగేందుకు తప్పకుండా మీకు అవకాశం ఉంటుంది. అన్ని అంశాలను సభలో చర్చించడానికి మీకు అవకాశం ఉంది. దయచేసి ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి.

(నినాదాల కొనసాగింపు)

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): صاحب! وزیر اعظم کے پندرہ نکاتی پروگرام کے سلسلہ میں ہماری تحریکِ التوا کو منظور کیجئے۔ ہمیں مائک دیجئے، ہمیں بھی کچھ بولنا ہے۔

جناب محمد وراثت رسول خاں (Sri Md.Virasat Rasool Khan): صاحب! آج وزیر اعظم کے پندرہ نکاتی پروگرام پر عمل آوری بالکل نہیں ہو رہی ہے۔ اقلیتوں کو انصاف نہیں مل رہا ہے، اس پر ہمیں بات کرنے کا موقع دیجئے۔

جناب اسپیکر (MR.SPEAKER): آپ لوگ کسی دوسری فارم میں آ کر بات کیجئے۔ ویلفیر ڈیمانڈس پر جو بحث ہوگی، آپ اس میں ضرور بات کیجئے۔ آپ لوگ بیٹھ جائیے، میں ضرور آپ کو موقع دوں گا۔ آپ لوگ co-operate کیجئے۔

(ఎ.ఐ.యం.ఐ.యం. సభ్యులు వారి స్థానాల్లో నిల్చుని '' ప్రధాన మంత్రి 15 సూత్రాల పథకం '' గురించి ఇచ్చిన వాయిదా తీర్మానం మీద సభలో చర్చించాలని కొరారు)

మీరు లేవనెత్తిన అంశాలేవైతే ఉన్నాయో వాటిని ఇంకో రూపంలో మీరు చర్చించుకోవచ్చు. వెల్ఫేర్ డిమాండ్స్‌పైన జరిగే చర్చలో మీ అంశాన్ని ఖచ్చితంగా చర్చించుకోవచ్చు. దయచేసి కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. దయచేసి సహకరించండి.

(నినాదాల కొనసాగింపు)

Chief Whip garu, please make an appeal to the agitating Members.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి (భూపాలపల్లి): అధ్యక్షా, ఈరోజు వైఎస్ఆర్‌సిపి వారిని గానీ, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ మరియు ఇతర పార్టీ గౌరవ సభ్యులను నేను ప్రభుత్వం తరఫున కోరేదేమిటంటే, ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపైన సభలో చర్చించే నిమిత్తం రూల్ 344 క్రింద చర్చకుగాను మీరు కూడా అనుమతించారు. అదే విధంగా ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించే నిమిత్తం ప్రభుత్వం తన వంతు ప్రయత్నాన్ని చేస్తోంది. దయచేసి సభ్యులందరూ సభ సజావుగా జరగేందుకు సహకరించవల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే ఈరోజున సభ నిర్వహణ పట్ల మొత్తం యావత్తు రాష్ట్ర ప్రజానీకం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. బడ్జెట్‌పైన సభలో సమగ్రమైన చర్చ జరుగుతుందనే ఆశతో ప్రజానీకం ఉంది కాబట్టి దయచేసి వారి స్థానాల్లో కూర్చొని సభ సజావుగా జరిగేందుకు సహకరించవల్సిందిగా మరొకసారి మీద్వారా అందరినీ కోరుతున్నాను.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: I am appealing to all the Members, please go back to your seats.

( తిరిగి అంతరాయం)

ప్రభుత్వం తరఫున చీఫ్ విప్ గారు అప్పీల్ చేశారు కదా! Please go back to your seats. దయచేసి సహకరించండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ప్రశ్నోత్తరాల సమయం తరువాత మీరు మాట్లాడుకోండి. కనీసం ప్రశ్నోత్తరాల సమయాన్ని మీరు ఉపయోగించుకోండి. I request all the Floor Leaders, please call back your Members. దయచేసి మీ సభ్యులను మీరు పిలిపించుకోండి. ప్రశ్నోత్తరాల సమయం తరువాత మీరు అంశాలను ప్రస్తావించండి.

( అంతరాయం)

ఆల్‌రెడి రైతులకు సంబంధించిన అంశాన్ని మన అజెండాలో ఉంచడం జరిగింది. దయచేసి మీరు సహకరిస్తే తప్పకుండా చర్చలో పాల్గొని మీ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చు. రైతుల సమస్యలపైన మనం ఈరోజు అజెండాలో చర్చ నిమిత్తం చేర్చడం జరిగింది.

(సభకు అంతరాయం)

దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సభ జరగాలనే ఆసక్తి మీలో ఉండాలి. సభ సజావుగా జరిగితేనే అన్ని అంశాలను చర్చకు చేపట్టడానికి వీలు కల్గుతుంది. It is unfortunate. I am urging the Members once again, please go back to your seats.

(నినాదాల కొనసాగింపు)

దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరువాత కొన్ని కొన్ని ముఖ్యమైన అంశాలను షార్ట్ డిస్కషన్‌లో మనం టేకప్ చేయవచ్చు. అవసరమని భావిస్తే రూల్ 344 క్రింద కూడా టేకప్ చేయవచ్చు.

The House is adjourned for Half-an-Hour.

(Then the House adjourned at 9.10 a.m. to meet after Half-an-Hour.)

ఉ. **10.10**

(The House re-assembled at 10.18 a.m. with the Hon'ble Speaker in the Chair.)

MR.SPEAKER: All the questions are postponed.

Papers included in the agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

1. " A copy in each of the 38th and 39th Annual Reports & Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 2010-2011 and 2011-2012, as required under Section 619-A(3) of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లు

**2013, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

Sri Anam Ram Narayana Reddy, Minister for Finance (on behalf of the Chief Minister): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2013."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2013."

(PAUSE)

The Motion was granted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు '' జై తెలంగాణా, జై జై తెలంగాణా '' అనే నినాదాలు చేస్తూ '' తెలంగాణా అమరవీరుల ఆశయం కొనసాగిద్దాం, అణచివేత, సాచివేత, దాటివేత, ఇవేనా మీ మూడు రంగులపార్టీ విధానం, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది, ఇస్తుంది తెస్తుంది మేమే అనే కాంగ్రెస్ ఎంఎల్ఏలు తెలంగాణాపై నోరు విప్పాలి, తెలంగాణా ఏర్పాటుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలి,'' అనే

ప్లకార్డులు చేతపట్టుకొని పోడియం వద్దకు వెళ్లారు. '' యూపిఏ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి, జై తెలంగాణా, జై జై తెలంగాణా '' అంటూ నినాదాలు చేశారు.)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు '' తెలంగాణా ఏర్పాటుకై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని '' కోరుతూ రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలన్న కమలం గుర్తులు కలిగిన ప్లకార్డును చేతపట్టుకొని పోడియం వద్దకు వచ్చారు.)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు " రైతులకు సరిపడా ఎరువులను అందించాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి " అంటూ, తమ స్థానాల్లోనుండి లేచి నిలుచున్నారు. '' విత్తనాలు అందించలేని అసమర్థ ప్రభుత్వం నశించాలి '' అన్న ప్లకార్డు చూపించారు.)

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోవాలి . Please go back to your seats.

ఉ.10.20

("ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే, అనే కాంగ్రెస్ ఎంఎల్ఏలు తెలంగాణపై నోరు విప్పాలి", "విద్యార్థులు బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా....... నీకు చలనం లేదా? ", "అణచివేత, సాచివేత, దాటవేత ఇవేనా మీ మూడు రంగుల విధానం" "తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు వెంటనే పెట్టాలి" "తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది" అని వ్రాసివున్న ప్లకార్డులను పోడియం వద్ద ప్రదర్శిస్తూ, టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ తెలంగాణాపై వెంటనే సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి, యుపిఏ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి అందరు సహకరించండి, వ్యవసాయంపైన చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

("పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి", "ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి" We demand National status for "Polvaram Project" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకొని రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి అని నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి, మీ స్థానాలకు మీరు వెళ్లి కూర్చోండి.

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ, తెలంగాణాపై వెంటనే సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు కొనసాగించారు)

దయచేసి మీరు అందరు సహకరించండి, ముఖ్యమైన అంశాలపైన చర్చించడానికే ఈ రోజు ఇక్కడ కూర్చున్నాం, దయచేసి చర్చలో పాల్గొనండి.

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగించారు)

గౌరవ సభ్యులందరూ సహకరించినప్పుడే సభ సజావుగా జరుపుకోగలం, మీ అంశం వచ్చినప్పుడు, మీరు మాట్లాడండి, అప్పీల్ చేయండి, దయచేయసి కూర్చోండి.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న తమరి ఆధ్వర్యంలో జరిగినటువంటి బిఏసి సమావేశంలో అనేక అంశాలను మనం ప్రస్తావించడం జరిగింది. ప్రజలకు సంబంధించినటువంటి అనేక విషయాలపై మనం చర్చ జరపాలని, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి ఈ సభను మనం వేదిక చేసుకుందామని అన్ని పక్షాలతోపాటు ప్రభుత్వ పక్షం కూడా నిర్ణయించడం జరిగింది. అలాగే తమ ముందు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ఇతర ప్రతి పక్షాల నాయకులు సభను సజావుగా జరపడానికి గౌరవ సభాపతి చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం దానికి సహకరించాలని కోరారు. దానికి మేము సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశాం, అన్ని అంశాలపై, మీరు అడిగిన అన్ని సమస్యలపై చర్చ జరిపి రాష్ట్ర ప్రజలకు ఈ వేదిక నుంచి ఒక సందేశాన్ని పంపిద్దామని అనుకున్నాం. కానీ బిఏసిలో ప్రస్తావించినది ఒకటి, సభలో జరిగే వ్యవహారం ఒకటిగా ఉంటే, తమరు మాత్రం ఏమి చేయగలరు అధ్యక్షా? గౌరవ సభ్యులందరని కోరేది ఒకటే. ముఖ్యమైన అంశాలను చర్చించకుండానే మూడు రోజుల నుంచి ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసుకుంటున్నాం. ఆఖరికి స్థాయి సంఘాల ద్వారా గౌరవ సభ్యులందరూ బడ్జెట్‌కు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన నివేదికలు సభముందుంటే వాటిపై చర్చ జరపడానికి కూడా ఒప్పుకోవడం లేదు. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అణగారిన వర్గాలు, గిరిజనులకు సంబంధించిన ఉప ప్రణాళికపై కూడా చర్చ జరపడానికి గౌరవ సభ్యులు అవకాశం ఇవ్వటం లేదు. ఇది చాలా బాధాకరం, మా దగ్గర ఒక సామెత ఉంది, దాన్ని చెబితే సభ్యులు బాధపడతారు కానీ చెప్పక తప్పడం లేదు. ౹౹౹౹ • సభలో జరిగే వ్యవహారం ఏమిటి? మీ దగ్గర బిఏసిలో ఒకటి మాట్లాడి ఇక్కడ మరొక విధంగా మాట్లాడుతూ, సభ జరగడానికి అవకాశం ఇవ్వం అని అంటారు, ఇది ఎక్కడి అన్యాయం? ఈ సభ ఏ ఒక్కరి సొత్తు కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల సొత్తు. మీరు సభను సజావుగా జరగడానికి సహకరిస్తే, ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు పని చేస్తున్నటువంటి మంత్రులు మీరు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి ఆలోచన చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి,'' అని నినాదాలు పెద్ద ఎత్తున కొనసాగించారు)

MR.SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## శాసనసభ లాంజ్‌లో ఏర్పాటు చేయబడిన ఫొటో ప్రదర్శన గురించి

There will be a photo exhibition on "Infant mortality, Child Nutrition & Sanitation in the lounge of the Andhra Pradesh Legislative Assembly today at 10.45 a.m. It is being organized by the UNICEF. All the Members are requested to participate.

The House is adjourned for half an hour.

---

• Expunged as ordered by the Chair

(Then the House adjourned at 10.30 a.m.)

మ.12.30

( విరామానంతరం సభ తిరిగి మ. 12.30 ని.లకు సమావేశమైనది.)
( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలోఉన్నారు)

***

## సభా కార్యక్రమము ( కొనసాగింపు)

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

మిస్టర్ స్పీకర్ః పి.అశోక్ గజపతిరాజుగారు మీరు మాట్లాడండి.

SRI P. ASHOK GAJAPATHIRAJU (Vizianagaram): Sri Muddu Krishnama Naidu will speak Sir.

(పోడియం వద్దకు చేరుకున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు 'పార్లమెంట్‌లో తెలంగాణా బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి' అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ 'జై తెలంగాణా' అంటూ నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దనున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'యూపిఏ గవర్నమెంట్ ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి', 'శాసనసభలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి', 'జై తెలంగాణా' అంటూ నినాదాలు చేయసాగారు)

Please go back to your seats. దయచేసి కూర్చోండి. శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు, మీరు మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (నగరి)ః అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నో ప్రజా సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి కావాల్సిన కనీస సదుపాయలు లేకుండా ఇబ్బంది పడుతూ రోడ్ల మీదకు వస్తున్నారు. ఒక వైపు బయ్యారం గనుల విషయంలో సంబంధిత ప్రాంత గిరిజనులంతా స్టీల్ ఫ్యాక్టరీని అక్కడనే నిర్మించాలని పోరాటం చేస్తుంటే, అన్ని పక్షాల వాళ్లు కూడా బయ్యారం గనుల కోసం, అక్కడ స్టీలు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పోరాటాలు చేస్తుంటే, మరొక వైపు రైతులకు విత్తనాలు దొరక్కుండా, ఎరువులు దొరక్కుండా, రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే, వారిపై పోలీసులు లాఠీ ఛార్జీలు చేస్తుంటే, అటువంటి సమస్యల మీద మేము మాట్లాడుతుంటే..

మిస్టర్ స్పీకర్ః మీరు ఏ విషయానికి సంబంధించి మాట్లాడుతున్నారు? You please sit down. I will not allow. You asked for one particular issue. I cannot give the mike like that.

(తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

మీరు స్పెసిఫిక్‌గా ఒక విషయం మీద మాట్లాడే ఆవకాశం ఇవ్వమని కోరారు. అందుకు అనుమతిచ్చాం. ఆ విషయమై మీరు మాట్లాడాలి. అంతేకాని, మీరు దానికి విరుద్ధంగా మట్లాడటం కరెక్ట్ కాదు.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

(స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు)

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాల కొనసాగింపు)

స్పెసిఫిక్‌గా సంబంధిత విషయంపై మాట్లాడమని మీ పార్టీ సూచించిన గౌరవ సభ్యులైన శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుగారికి మైకివ్వడం జరిగింది. కానీ, వారు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. వేరే పార్టీల సభ్యులకు కూడా మైకు ఇవ్వాలి కదా! ఇలా అయితే మైకు ఎలా ఇవ్వమంటారు?

మ.12.40

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "జై తెలంగాణా, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ జరపాలని సభాపతిని కోరారు)

నేను సభ జరపడానికే ప్రయత్నం చేస్తున్నాను.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

(కొంతమంది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్‌పార్టీ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి "ప్రాణహిత చేవెళ్లకు, పోలవరం ప్రాజెక్ట్‌కు జాతీయహోదా కల్పించాలి" అనే ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ముద్దు కృష్ణమ నాయుడు గారూ...

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడుః సార్. నిన్న బయ్యారం గనులు మీద వాయిదా తీర్మానం ప్రవేశపెట్టమని కోరాం. అది ముఖ్యమైన విషయం కాబట్టి, గిరిజనులకు సంబంధించిందిన సమస్య కాబట్టి, అక్కడ గనులు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి ఇచ్చాం. రెండవది రైతులకు సంబంధించినది. ఈ రోజు విత్తనాలు దొరక్కుండా, సప్లై చేయకుండా ..

మిస్టర్ స్పీకర్ః వేరే విషయాలు ప్రస్తావించకండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడుః  సభలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులమైన మేము ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు (నీలం తుఫాను బాధితులకు గానీ, కరువు బాధితులకు గానీ ఇన్‌పుట్ సబ్సిడీకి సబంధించి, రైతు సమస్యలుకు సబంధించి, ఐకెపి వర్కర్స్, అంగన్‌వాడీ వర్కర్స్‌కు సంబంధించి)  మీద వాయిదా తీర్మానాలు ఎందుకు పెట్టవలసి వచ్చిందో సభకు వివరిస్తూ ఉంటే...

MR. SPEAKER:  This is not appropriate……..

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీరు సంబంధిత విషయంపై మాట్లాడండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడుః  అదొక్కటే కాదు సార్. ఎందుకు మా ప్రధాన ప్రతిపక్షం..

(అంతరాయం)

సార్, ప్రధాన ప్రతిపక్షం యొక్క బాధ్యత నేను చెబుతున్నాను. ప్రజా సమస్యల్ని అసెంబ్లీలో ప్రతిబింబించవలసిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షం మీద ఉంది. రూలింగ్ పార్టీకి జవాబు చెప్పవలసిన బాధ్యత ఉంది.  దాన్ని మేము గుర్తు చేస్తున్నాము.  మేము నిన్న బయ్యారం సమస్య మీద గానీ, ఈ రోజు రైతు సమస్యలమీద గానీ ప్రస్తావించాం.  జహీరాబాద్‌లో, నిర్మల్‌లో ప్రజలు రాస్తారాకోలు చేస్తున్నారు.  ఒక వైపు సెర్ప్ ఉద్యోగులు వారి సమస్యలపై ధర్నాలు చేస్తున్నారు. మరో వైపు మెరిట్ విద్యార్థులు ..

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీరు కూర్చోండి. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారూ మాట్లాడండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి)ః  అధ్యక్షా!  గౌరవ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వారు మాట్లాడుతూ అనేక సమస్యల పట్ల వారు సభలో చర్చ జరగాలని చెబుతున్న సందర్భంలో నేను కూడా అదేవిధంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులను సభ సజావుగా జరగాలని కోరుకుంటున్నాను. మీ అనుమతితో ఈ రోజు రూల్ 344 క్రింద నోటీసు ఇచ్చిన తర్వాత సభా కార్యక్రమాన్ని సజావుగా జరపడానికి వారు సహకరించవలసిన అవసరం వుంది. దాని గురించే సభ్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు చెప్పడం జరిగింది.  సభా కార్యక్రమాలు సజావుగా జరగాలని వారు ఆవేదనతో చెప్పారే గానీ, ఎక్కడా కూడా ఎవర్నీ కించపర్చాలని వారు మాట్లాడలేదు. మీరు రికార్డ్స్‌ను పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవచ్చు.

MR. SPEAKER: On the objections raised by the Hon'ble Members from the TDP when they met me in my Chambers, I have gone through the records and though there is nothing un-parliamentary, since it is not in spirit with the Assembly, I will remove those from the records.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు '' ఖబడ్దార్, ఖబడ్దార్, జై తెలంగాణా,  జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

We will leave it at that……

(INTERRUPTIONS)

You must cooperate, otherwise how do we run the House. I am appealing to all the Members to please cooperate……

(CONTINUED INTERRUPTIONS)

The House is adjourned to meet again at 9.00 am tomorrow.

(The House then adjourned at 12.44 pm to meet again at 9.00am on 13-6-2013)